# భవిత


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




**మనలో చాలామంది ఆవును పూజిస్తారు కదా. దానివల్ల లాభమేమిటి?**

**- శివరాం, యాదగిరిగుట్ట**

దానిని 'గోపూజ' అంటారు. ఈ పూజకి మన పురాణాల్లో ఎంతో విశిష్టత ఉంది. గోక్షీరం (ఆవుపాలు)లో చతుస్సముద్రాలుంటాయి. సర్వాంగాలలో సమస్త భువనాలు దాగి ఉంటాయి. ఆవు నుదిటి భాగంలో శివుడు, కొమ్ముల చివరలో మూడుకోట్ల యాభైలక్షల తీర్థాలు వుంటాయి. వాటిపై చల్లిన నీటిని సేవిస్తే... త్రివేణి సంగమంలోని నీటిని శిరస్సు పై చల్లుకున్నంత ఫలితం లభిస్తుంది. నుదుటన శివుడు ఉంటాడు కనుక అక్కడ శివ అష్టోత్తరం, సహస్రనామాలు పఠిస్తూ... బిళ్వ దళాలతో పూజిస్తే... సాక్ష్యాత్తు కాశీ విశ్వేశ్వరుడ్ని పూజించిన ఫలితం దక్కుతుంది. గోవు నాసిక యందు సుబ్రహ్మణ్యస్వామి వుండటం వల్ల నాసికను పూజిస్తే... సంతాన నష్టం ఉండదు. ఆవు చెవివద్ద అశ్వినీ దేవతలు కొలువై ఉంటారు. వారిని స్వర్గలోక వైద్యులు అంటారు. అందువల్ల ఆవు చెవిని పూజిస్తే... సమస్త రోగాల నుండి విముక్తి అవుతుందంటారు. ఆవు కన్నుల దగ్గర సూర్య, చంద్రులు ఉంటారు. వారిని పూజిస్తే... అజ్ఞానమనే చీకటి నశించి జ్ఞనకాంతి, సకల సంపదలు కలుగుతాయి. ఆవు నాలికపై వరుణ దేవుడు వుండటం వల్ల అక్కడ పూజిస్తే... శీఘ్ర సంతతి.

ఆవు సంకరంలో ఉన్న సరస్వతీదేవిని పూజిస్తే... విద్యాప్రాప్తి. ఆవు చెక్కిళ్ళలో కుడి వైపున యముడు, ఎడమవైపున ధర్మదేవత ఉంటారు. కనుక వాటిని పూజిస్తే... యమబాధలుండవు, పుణ్యలోకప్రాప్తి. ఆవు పెదవుల్లో ప్రాతఃసంధ్యాది దేవతలుంటారు. వాటిని పూజిస్తే... పాపాలు నశిస్తాయి. ఆవు కంఠంలో ఇంద్రుడిని పూజిస్తే... ఇంద్రియ పాటవాలు, సంతానం కలుగుతుంది. ఆవు పాదుగులో నాలుగు పురుషార్థాలు ఉంటాయి. కనుక ఆ చోట పూజిస్తే... ధర్మార్థ, కామమోక్షాలు కలుగుతాయి. ఆవు గిట్టల చివర 'నాగదేవతలు' ఉంటారు. వాటిని పూజిస్తే... నాగలోక ప్రాప్తి లభిస్తుంది. అంతేకాక భూమిపై నాగుపాముల భయం ఉండదు. ఆవు గిట్టల్లో గంధర్వులుంటారు. కనుకత గిట్టలను పూజిస్తే... గంధర్వలోక ప్రాప్తి. గిట్టల ప్రక్కన అప్సరసలుంటారు. ఆ భాగాన్ని పూజిస్తే... సఖ్యత, సౌందర్యం లభిస్తాయి. ఇవేకాకుండా జాతక రీత్యా శని దోషం ఉన్న వారు, గ్రహచారం బాగా లేనివారు, పెళ్ళికానివారు గోస్తోత్రం చదివితే సత్ఫలితాలు పొందుతారు.

శని దోషం ఉన్నవారు ప్రతి శనివారం నల్లని ఆవుకు తవుడు, పచ్చగడ్డి సమర్పించి తొమ్మిది ప్రదక్షిణలు చేస్తే... శని బాధలు తగ్గుతాయి. కుజదోషం వల్ల వివాహంలో ఆటంకాలు, ఆలస్యం అయ్యేవారు ప్రతి మంగళవారం 'కందులు' నానబెట్టి ఎర్రని ఆవుకు తొమ్మిది వారాలపాటు తినిపిస్తే... సత్ఫలితాలుంటాయి. అందువల్ల 'గోమాత' సకల దేవతా స్వరూపంగా భావిస్తారు.

## గోమాతను ఎందుకు పూజించాలి?



★★★

**పుష్కరాలు 12 సంవత్సరాలకొకసారి వస్తాయి కదా. ఏ నదికి ఎప్పుడు వస్తాయో వివరించండి.**

**- అంజనమూర్తి, భువనగిరి**

12 రాశుల్లో గురు సంచారం మనకి వివిధ నదుల పుష్కరాలను సూచిస్తుంది. అవి...

| | |
|---|---|
| మేషం | - గంగానది |
| వృషభం | - రేవానది |
| మిధునం | - సరస్వతీ నది |
| కర్కాటకం | - యమునా నది |
| సింహం | - గోదావరి |
| కన్య | - కృష్ణానది |
| తుల | - కావేరి |
| వృశ్చికం | - తామ్రపర్ణి |
| ధనుస్సు | - పుష్కర నది |
| మకరం | - తుంగభద్ర |
| కుంభం | - సింధు నది |
| మీనం | - ప్రాణహిత |

త్వరలో (డిసెంబర్ 6 నుండి) ప్రాణహిత పుష్కరాలు ప్రవేశించనున్నాయి. కావున డిసెంబర్ 6 వ తేది నుండి పుష్కరాలు పూర్తయ్యేవరకు (పన్నెండు రోజులు) ఆ ప్రాంతవాసులు ఎటువంటి శుభకార్యాలు చేయరాదు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................

పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ......................

పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'

'సూర్య' ఆదివారం

సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,

ఫ్యాక్స్: 040 2360 0024

sunday@suryaa.com